పేద విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి డోలాస్ నగర్‌కు చెందిన ఎస్.హిమ బిందు ఇంటర్ బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో 440 మార్కులకు గాను 400 మార్కులు రావడం జరిగింది. ఇంటర్ సెకండ్ ఇయర్ చదువు నిమిత్తం హిమ బిందు తండ్రి సారేకుక్క శాంసన్ సామాజిక మాధ్యామాల ద్వారా రోటరీ సభ్యులు చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసి వారిని సంప్రదించగా ఆదివారం ఉండవల్లి సెంటర్ వంశీ టాలెంట్ స్కూల్లో విద్యార్థి హిమ బిందుకి రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, కోశాధికారి శెట్టి రామకృష్ణ, రోటరీ సభ్యులు జొన్నా రాజేష్‌లు రూ.9,500ల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, చంద్రా రెడ్డి, బుర్రముక్కు శ్రీరామ్ పాల్గొన్నారు.

4వ రోజు ఆక్యుప్రెషర్ చికిత్స సేవలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆక్యుప్రెషర్ చికిత్స శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి సెంటర్ వంశీ టాలెంట్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన ఆక్యుప్రేషర్ చికిత్సా శిబిరం ఆదివారం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, జొన్న రాజేష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ తాడేపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్యుప్రెషర్ చికిత్స శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ ఆక్యుప్రెషర్ శిబిరం 4వ రోజుకి చేరిందని సుమారు 150 మంది వరకు వైద్యసేవలు వినియోగించుకున్నారని అన్నారు. ఈ నెల 16వ తేది వరకు ఆక్యుప్రెషర్ చికిత్స సేవలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ట్రజరర్ రామకృష్ణ శెట్టి, ప్రసాద్ రెడ్డి, చంద్రారెడ్డి, బుర్రముక్కు శ్రీరామ్, డాక్టర్ సత్యనారాయణ చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక పోన్నూరు రోడ్‌లోని ఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో సయ్యద్ ముజీబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ముస్లిం బాలలకు ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిఁచారు. మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ నాయకులు షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఖత్నా చేయించిన బాలలకు వైద్య కిట్, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల కిట్‌ను అందజేసారు. ట్రస్ట్ చైర్మన్, తూర్పు టీడీపీ నాయకులు సయ్యద్ ముజీబ్ మాట్లాడుతూ పేద ముస్లిం బాలల కోసం ఉచిత ఖత్నా కార్యక్రమం చేపట్టామని అన్నారు. సుమారు 500 మంది బాలుర తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యులు హసన్ భాష, నగర ఉపాధ్యక్షులు సయ్యద్ ఫిరోజ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-కాకుమాను : బాపట్ల కాకుమాను రోడ్డుపై వాహనాలు తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనదారులకు చలానా చేయటం జరిగింది.

కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-తుళ్లూరు : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సందర్భంగా తుళ్లూరు మండలంలోని మందడం, తుళ్లూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాలుస్తు సంబరాలు చేసుకున్నారు.

పేదలకు సీఎం చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-తుళ్లూరు : ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలలోని పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఆదివారం ఓ ప్రకటన చేశారు. రెండు జిల్లాలోని అర్హులైన వారికి నిడమర్రు, కృష్ణాయపాలెం, నవులూరు, ఐనవోలు, మందడం, కురగల్లు, యర్రబాలెం, పిచ్చుకలపాలెం, బోరుపాలెం, నెక్కల్లు, అనంతవరం ప్రాంతాలలో 1402.58 ఎకరాలలో 25 లే అవుట్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

అధ్వానంగా అమరావతి-విజయవాడ రహదారి

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి-విజయవాడ ప్రధాన రహదారి ఘోరంగా తయారైంది. నిత్యం ఎంతోమంది ప్రయాణికులు ఈ రహదారి మీదుగానే అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకోవడానికి వెళ్తారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు రోడ్లపై ఉన్న గుంతలు తెలియక ప్రమాదాలకు గురైన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. అమరావతి-విజయవాడ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకయాతనంగా ఉందని ప్రజలు అంటున్నారు.

అంజుమన్ ఇస్లామియా కమిటీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు : అంజుమన్ ఇస్లామీయ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఖత్న కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ముస్తఫా అన్నారు. ఆదివారం ఉదయం అంజుమన్ ఇస్లామీయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఖత్న కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు వరుసలో ఉంటున్న అంజుమన్ ఇస్లామీయ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంజుమన్ అధ్యక్షులు అబ్దుల్ కర్ణుమా మాట్లాడుతూ ఈ ఏడాది అత్యధిక మందికి ఉచిత ఖత్న చేయడంతో వారికి ఉచితంగా మెడికల్ కిట్ల తోపాటు ఆహార పోషక విలువలు గల కిట్లను కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, అంజుమన్ సెక్రెటరీ సయ్యద్ అబ్దుల్ సలాం, డైరెక్టర్ షేక్ హిదయతుల్ల, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

నేటి యువత రక్తదాతలుగా మారాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి యువత పెద్ద సంఖ్యలో రక్తదాతలుగా మారి గాయపడిన వారికి, కాన్పుల సమయంలో అవసరమైన వారికి ప్రాణదానం చేయాలని గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక సాయిబాబా రోడ్డులో ఉన్న జీవీఆర్ అండ్ ఎస్ మహిళా కళాశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డాక్టర్ ప్రభావతితో కలిసి శేషయ్య ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీజీహెచ్‌కు రక్తం చాలా కొరతగా ఉందన్నారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ లాంటి సంస్థలు ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించి జీజీహెచ్‌కు రక్తం అందించడం అభినందనీయమని కొనియాడారు. తరచుగా రక్తదానం చేయడం వలన కొన్ని శారీరక రుగ్మతలు దరిచేరవన్నారు. మానవత సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షులు నల్లమోతు రామారావు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్నవ వారికి కొంతమేరకైనా మానవత సంస్థ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమణబాబు, జీవీఆర్ అండ్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ భువనేశ్వరి, ప్రిన్సిపల్ సునీల్‌కుమార్, మానవత సంస్థ ఉపాధ్యక్షులు గురువారెడ్డి, బి. ప్రసాద్, సీహెచ్ శివాజీ, సాంబ శివరావు, ఉమా మహేశ్వరరావు, జవీద్ అహ్మద్, అనిల్, నాగేశ్వర్ మిత్రా, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఉచిత పాఠ్య పుస్తకాలు

విశాలాంధ్ర - నకరికల్లు : మండలానికి మొదటి విడత ఉచిత పాఠ్య పుస్తకాలు చేరాయి. మొదటి విడత కింద 15,168 పుస్తకాలు రావడం జరిగింది. వాటిని జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ అయిన స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నకరికల్లు నందు ఉంచడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి కె.జ్యోతికిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెవికె స్టాక్ పాయింట్ ఇన్‌చార్జి, హెచ్‌ఎం కె.రంగాదేవి, మండల కోఆర్డినేటర్ బత్తిని మల్లికార్జునరావు, సిఓ ఎస్.అంజమ్మ, సిఆర్‌పిలు, ఐఇఆర్‌టిలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమత్ జయంతి

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లులో ఆదివారం హనుమత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి జన్మదినం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. హనుమత్ జయంతి సందర్భంగా స్వామివారికి ఆకు పూజలు, వివిధ రకాల విశేష పూజలను అర్చకులు నిర్వహించారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు గ్రామాల్లోని ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

ఆలయాల్లో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-శావల్యాపురం : హనుమాన్ జయంతిని పురస్కరించు కొని మండలంలోని వేల్పూరు, గంటావారి పాలెం, పోట్లూరు, శావల్యా పురం, మతుకుమల్లి, కారుమంచి, కనమర్లపూడి తదితర గ్రామాల్లోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కారుమంచి గ్రామంలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడవడిగంటి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో తెలవారుజామునుంచే స్వామివారికి తమలపాకులు, ఆవుపాలు, ఆవునెయ్యి, పెరుగు, పంచదార, కొబ్బరినీళ్లు తదితర సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషకాలు అష్టోత్తర శతనామావళి, 1008 అరటి పండ్లతో సహస్రనామార్చన, సింధూరార్చన నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 2 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కనమర్లపూడి గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామివారి తిరునాళ్ళను భక్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మాతృ దినోత్సవం సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో అందరి ఆనందం గ్రూప్ తరపున మాతృమూర్తులకు చీరలు అంద జేశారు. అందరి ఆనందం గ్రూప్ సెక్రటరీ సోమేపల్లి వీరాంజనేయులు మాట్లాడుతూ మాతృమూర్తులందరికీ ఈరోజున చీరలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, దీనికి సహకరించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం లీగ్ మైనార్టీ తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మీరసా, సీపీఐ మండల కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, ఏఐటీయూసీ కార్మిక నాయకుడు అంకమ్మరావు, శివ గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని తుమ్మకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1998 పది పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. సమావేశంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యా యుడు జూలకంటి రామకోటిరెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరు పాఠశాలకు వచ్చి వేడుక చేసుకోవటం సంతోసదాయకం అన్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని సూచించారు. విద్యార్థి దశలో పాఠశాలలో గడిపిన క్షణాలు, సహచర మిత్రులందరితో కలిపిన జ్ఞాపకాలను ప్రవాస భారతీయుడు గుడె వెంకటేశ్వర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నవులూరు శ్రీనివాసరావు, మరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోట్ల సంధ్యారాణి సమావేశంలో పంచుకున్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రామకృష్ణ లింగాల సైదారావు, చదలవాడ కృష్ణవేణి, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమ జయంతి

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం హనుమ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎల్ఎల్ఆర్ పాఠశాల వెనుక, రేగులమాన్యం కాలనీలో, పాలువాయి జంక్షన్, తుమ్మకోట, పాలువాయిలలో, జెట్టిపాలెం ఆదర్శ పాఠశాల వద్ద భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేశారు. స్వాతశరి కళ్యాణం కనుల పండువగా జరిగింది. ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు తోరణాలతో తీర్చిదిద్దారు.

ఆశ్రమంలో కృష్ణమూర్తి వర్ధంతి

విశాలాంధ్ర-రాజుపాలెం : మండల పరిధిలోని కొండమోడు గ్రామంలోని దీనసమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అనాధ బాలబాలికల వృద్ధాశ్రమంలో రాజుపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పొత్తూరి కృష్ణమూర్తి మూడవ వర్ధంతిని కుటుంబ సభ్యులు శుక్రవారం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని సంరక్షణలో ఉన్న సుమారు 50 మంది అనాధ బాలబాలికలు, వృద్ధులకు మధ్యాహ్నం అన్నదానం, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకర్రావు మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారులు తల్లిదండ్రులు కోల్పోయి కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్న వృద్ధులను తమ ఆశ్రమంలో చేర్పించుకొని వారికి పూర్తి సౌకర్యాలు అందజేస్తున్నామన్నారు. ఆశ్రమానికి ప్రతి సంవత్సరం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదనేమలిపురి సచివాలయ ఉద్యోగి పొత్తూరి శ్రీధర్ రావు, ఫిజియోథెరపీ టెక్నీషియన్ పల్లం వెంకట్రావు, చెవుల వెంకట మస్తాన్‌రావు, రాజుపాలెం మాజీ ప్రెస్ క్లబ్ కార్యదర్శి పొత్తూరి పవన్ కుమార్, స్పిన్నింగ్ మిల్ సూపర్‌వైజర్ పొత్తూరి శివకుమార్, ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగి పొత్తూరి నరేంద్ర, పొత్తూరి సాయికిరణ్, శ్రీవిద్య, శైలజ, విజయలక్ష్మి, ఆశ్రమ నిర్వాహకులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్దూ పాఠశాల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-శావల్యాపురం : స్థానిక ఎస్టీ కాలనీ సమీపంలో ముస్లిం సోదరులు నూతనంగా నిర్మించిన ఉర్దూ పాఠశాల (మదర్సా) ప్రారంబోత్సవాన్ని ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముస్లిం విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే మాతృ బాషలైన తెలుగు, ఉర్దూలపై ఆసక్తిని పెంచి మంచి ప్రావీణ్యాన్ని పొందేందుకు ముస్లిం పెద్దలు మౌలానా ఆధ్వర్యంలో రూ.5 లక్షలు విరాళాలను సేకరించి నూతనంగా విద్యార్థుల కోసం పాఠశాల భవన నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావు ముఖ్యఅతిధులుగా విచ్చేసి ఉర్దూ పాఠశాలను ప్రారంభించారు. ముస్లిం పెద్దలు వారిని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, కో-ఆప్షన్ మెంబర్ హుస్సేన్, వైసీపీ నాయకులు చిట్టేటి రవి, జవంగుల బాబు, పోతురాజు, మదార్, జీవీతో పాటు టీడీపీ నాయకులు గుంటూరు సాంబశివరావు, గడిపూడి విశ్వనాథం, గోరింట్ల హనుమంతరావు, నలమాటి వెంకటేష్, చెరుకూరి చౌదరి, పాలడుగు సత్యనారాయణ, పూరిమెట్ల కాశిం, వేల్పూరు మస్తాన్, మక్కెనతో పాటు వైసీపీ నాయకులు కర్రి అంజయ్య, ప్రభుహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-రాజుపాలెం : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం రాజుపాలెంలో ఎంపీపీ స్కూల్‌లో మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కమ్యూనిటీ మొబిలైజర్ గద్దిపతి కోటిరత్నం అధ్యక్షత నిర్వహించారు. డీబీఆర్సీ కో కన్వీనర్ మే డే వెంకటరమణ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ స్కీమ్స్‌ని అందరు వినియోగించుకోవాలని ఈ శ్రమపై లేబర్ ఇన్సూరెన్స్‌పై కూడా అవగాహన కలిగి ఉండాలని ఈ శ్రమ వల్ల సహజ మరణం సంభవిస్తే రూ.2 లక్షలు, యాక్సిడెంట్లుగా జరిగితే రూ.5 లక్షలు, యాక్సిడెంట్లు ఏవైనా కాలు చేతులు విరిగినట్లయితే రూ.2 లక్షలు లబ్ధి పొందే అవకాశం ఉంది. అలాగే లేబర్ ఇన్సూరెన్స్ వల్ల రెండు కాన్పులకు ఒక కాన్పుకి రూ.20 వేలు చొప్పున రెండు కాన్పులకు రూ.40 వేలు వచ్చే అవకాశం ఉంది. యాక్సిడెంట్ల వల్ల ఏమైనా జరిగినప్పుడు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల భీమా వర్తింప చేయాలన్నారు.

అన్ని వార్డుల్లో టీడీపీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని ఆదివారం జరిగిన ర్యాలీలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పట్టణంలోని అన్ని వార్డుల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని జీ.వీ సూచించారు. వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పఠాన్ అయూబ్ ఖాన్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. పట్టణంలోని 32 వార్డుల్లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివచ్చారు. ర్యాలీకి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరయ్యారు. మొదట ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకార సభలో జీ.వి ఆంజనేయులు మాట్లాడుతూ జీవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేసి రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఐక్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 8 సంవత్సరాలు వినుకొండ సర్పంచిగా పనిచేసి ప్రజలకు ఎనలేని సేవలందించి మచ్చలేని ప్రజా నాయకుడిగా ఆదరణ పొందిన పఠాన్ కాసిం ఖాన్ తనయుడు అయూబ్ ఖాన్ పట్టణ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు. వార్డులోని పార్టీ శ్రేణులను సాన్వయం చేసుకొని పార్టీ అభ్యున్నతి దిశగా పయనించాలని సూచించారు.

అయు ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా చేపట్టి వినుకొండ పట్టణంలో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. జీవి ఆంజనేయులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో...ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, సొదాగర్ జానీ, భాష పత్తి పూర్ణచంద్రరావు,పీ.వీ.సురేష్ బాబు, పల్ల మీసాల దాసయ్య, వాసిరెడ్డి లింగమూర్తి, పఠాన్ కరిముల్లా, పతేశా, పరేశా, అజీజ్,నురుల్ల ఖాన్ సీనియర్ న్యాయవాదులు పొట్లూరు సైదారావు, నల్లబోతుల రామ కోటేశ్వరరావు, సిద్దయ్య, పులి నాగరాజు, మీసాల మురళీ కృష్ణ యాదవ్, యూత్ జానీ పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకీ వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాశం వెంకటేష్, బందెల నాజర్ జీ అన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం సీపీఐ కార్యాలయంలో(వేములపల్లి శ్రీకృష్ణ భవన్) ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గౌరవ అతిథిగా సీపీఐ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హాజరుకాగా ముఖ్యఅతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పాశం వెంకటేష్, బందెల నాజర్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థల దోపిడీని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చైతన్య, నారాయణ పాఠశాలలో పాఠ్య పుస్తకాలను అమ్ముతున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఇంటర్ బోర్డ్ అధికారులు కళాశాల భవనాలలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని కళాశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక చోట్ల అనుమతి లేని భవనాలలో అకాడమీల పేరుతో కళాశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనేక సార్లు విద్యాశాఖ అధికారులను కలిసి మెమోరాండలు ఇచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యాసంస్థ యాజమాన్యం కళాశాలలో క్లాసులు నిర్వహిస్తే విద్యాసంస్థల ఎదుటే ప్రత్యేక్ష ఆందోళనలను చెపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఏశ్వంత్, గోపి, అభి, యేసు, ప్రవీణ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ప్రతిభకు ప్రోత్సాహం..

విద్యలో రాణించిన విద్యా కుసుమాలకు సత్కారం..

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని పమిడిపాడు గ్రామంలో రావి కుటుంబ సేవా సమితి తరఫున పమిడిపాడు గ్రామంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారంతో ప్రోత్సహించడం సమాజంలో మా బాధ్యతగా చేయటం ఎంతో ఆనందంగా ఉందని రావి కుటుంబ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ అన్నారు. జగదీశ్వరి 600 మార్కులకు 595 మార్కులు సాధించి ప్రథమంగా నిలవగా రావి తేజశ్రీ 587 మార్కులు, రావి మోక్షజ్ఞ 565 మార్కులు, రావి సౌమ్య 531 మార్కులు సాదించటంతో శాలువాలతో సత్కరించారు. 595 మార్కులు సాధించిన జగదీశ్వరి భవిష్యత్తులో చదువుకు అయ్యే ఖర్చు బాధ్యత రాష్ట్ర కమిటీ తీసుకున్నట్లు ప్రకటించారు. మిగిలిన ముగ్గురు కు 20 వేల రూపాయల స్కాలర్షిప్ ఇచ్చార .ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు రావి రామాంజనేయులు త్యాగయ్య, రావి చిరంజీవి, ఆదినారాయణ తదితరులు రావి కుటుంబ సేవ సభ్యులను సాదరంగా సత్కరించి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలని కోరారు. గ్రామంలోని రావి కుటుంబీకులు నిర్మిస్తున్న శ్రీ నాగర్ కొమ్మ మందిరంలో మండపం ఏర్పాటుకు ఇనుప గ్రిల్ ఖర్చుకు ఆర్ వి ఆర్ చౌదరి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక మారుతి నగర్‌లోని శ్రీ కంచి కామకోటి పీఠ శ్రీ మారుతీ దేవాలయ ప్రాంగణంలో హనుమజ్జయంతి మహోత్సవాలు సందర్భంగా మొదటిరోజు స్వామి వారికి విశేష పూజలు, భక్తులచే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించుట జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ శారదా రామలింగేశ్వర భజన సమాజం వారిచే భక్తి సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. సోమవారం ఉదయం 7గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, లక్ష తులసి అర్చన జరుగునని ఆలయ పాలకమండలి సభ్యులు తన్నీరు శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమాలను తన్నీరు శ్రీనివాస్, కొర్రపాటి రామారావు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఫ్రీ మోడల్ లా-సెట్‌కు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ బీసీ అడ్వొకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఫ్రీ మోడల్ లా-సెట్ గుంటూరు నగరంలోని లక్ష్మీపురం మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జరిగింది. ప్రశ్నా పత్రాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు కృష్ణ, సీనియర్ ఏపీపీ పరిశపోగు సునీల్ కుమార్ నగరంలోని వివిధ బీసీ, ఎస్సీ బహుజన సంఘాల నాయకులు రిలీజ్ చేశారు. జిల్లా నలుమూలల నుంచి మోడల్ టెస్ట్ వ్రాయడానికి 100 మంది అభ్యర్థులు హాజరైయ్యారని పల్లపు కృష్ణ తెలియజేశారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన అభ్యర్థులకు పరిశపోగు అపర్ణదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ గంధం హరిప్రసాద్, బాపట్ల జిల్లా అధ్యక్షులు పల్లగొర్ల బాల సుబ్రహ్మణ్యం, న్యాయవాదులు రాజేష్, లింగం, ఎం.స్వాతి, పరుచూరి కుమారి నంద తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోర్కెలు తీర్చేవాడు ఆంజనేయస్వామి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నమ్మి కొలిచిన భక్తులకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చేవాడు శ్రీ ఆంజనేయస్వామి అని ఆలయ కమిటీ సభ్యులు కొల్లి అనిల్ కుమార్ పేర్కొన్నారు. విద్యానగర్ 1వ లైను చివర వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి అష్టావింశతి (28వ)హనుమ జయంతి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. హనుమ జయంతి ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 5.30 గంటలకు స్వామివారికి చెరుకు రసంతో అభిషేకములు, సహస్ర నామార్చన, ఆకు పూజ, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు జరిపించారు. అలాగే సాయంత్రం 7 గంటలకు శ్రీ సువర్చలా సహిత శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల నడుమ వైభవంగా జరిగింది. సోమవారం 8గంటలకు శ్రీ సువర్చలా సహిత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఊరేగింపు సేవ, అలాగే 16వ తేదీన అన్న సంతర్పణ కార్యక్రమం జరుగునని ఆయన వెల్లడించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు కొల్లి బాలకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ మూర్తి, సత్యనారాయణ శాస్త్రి, ప్రధానార్చకులు మురళీకృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

'జ్ఞానేశ్వర్' ఉచిత నేత్ర శిబిరం

విశాలాంధ్ర-యద్లపాడు : జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏ ర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. ఆదివారం యద్లపాడు మండలం బోయపాలెం గ్రామములో ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో జాన్ సైదా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళ జోళ్ళను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జాలాది సుబ్బారావు, కొక్కిరి చిట్టిబాబు, అత్తోట శ్యామ్, నలమాల సుబ్బారావు, బోయపాలెం వైస్సార్సీపీ నాయకులు షేక్ రసూల్, సయ్యద్ అమీర్ జానీ, సయ్యద్ ముక్తుమ్, వై ఎస్ కరిముల్లా, వంకాయలపాడు మస్తాన్ వలి, మానుకొండ శేషిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-గురజాల : మండలంలోని చర్లగుడిపాడు గ్రామానికి చెందిన సోమరాజు నాగ సింధూరికి రూ.20 వేల ఆర్థిక సహాయం ఆదివారం అందించారు. విద్యార్థిని నాగ సిందూరి ఒంగోలులో ఫిజియోథెరపీ చదువుతున్న నేపధ్యంలో కాలేజీ ఫీజులు నిమిత్తం బ్రాహ్మణ సేవా సంఘాన్ని సంప్రదించింది. స్పందించిన బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.నాగేశ్వ రరావు, ఎం.రాంబాబు, ఎస్.సుబ్రహ్మణ్యం, ఏ.శ్రీనివాసరావు, డీవీ రాధాకృష్ణమూర్తి, పీవీ సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆచంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి జాడే కనపడటం లేదని జనసేన పార్టీ గుంటూరు అర్బన్ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమస్యలపై సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండో డివిజన్‌లోని ఇజ్రాయిల్‌పేట, ఆర్‌టీసీ కాలనీలో ఆయన పర్యటించారు. ప్రజల్ని కలుసుకొని సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు శాసనసభ్యులుగా ముస్తఫా పదవిలో ఉన్న తూర్పు నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించటంలోనూ శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ కాలనిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ కానీ సైడ్ కాలువల నిర్మాణాలు కానీ చేపట్టకపోవడంతో ఇళ్ల ముందు మురుగు పేరుకుపోయి విపరీతమైన దుర్గంధంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మురికికూపంలో నివసిస్తున్నా స్థానిక కార్పొరేటర్ కానీ శాసనసభ్యుడు కానీ ఇటువైపుకి తొంగిచూసిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హరి, సోమి శంకరరావు, చింతా రేణుక రాజు, సూరిశెట్టి ఉపేంద్ర, గద్దం రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాలపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థినికి సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీయట్ ఫలితాలలో బైపీసీ విభాగంలో స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని సానియా ను ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ ఎలక్ట్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు (కేఎస్ఆర్) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఓ హోటల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థినిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ కొమ్మాలపాటి శ్రీనివాసరావు తన స్పిన్నింగ్ మిల్లు ఉద్యోగి కుమార్తె సానియా ఉన్నత చదువుకు ఆర్థిక సాయం అందజేస్తానని చెప్పడం హర్షనీయమని అన్నారు. కొమ్మాలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగి ఎండీ రెహమాన్ తన కుమార్తె సానియా గురించి చెప్పగానే మా కుటుంబంలో అమ్మాయిగా భావించి ఉన్నత చదువులకు తోడ్పాటు అందిస్తానని చెప్పడం జరిగిందన్నారు కార్యక్రమంలో మద్దినేని సుధాకర్, రోటరీ క్లబ్ మెంబర్స్ సరిపూడి అనిల్, రాజశేఖర్, స్రవంతి, జ్యోతిర్మయి వంశీ, వీరయ్య, డాక్టర్ రాకేష్, షాజహాన్, సురేష్, ప్రభాకర్, డాక్టర్ వీరశేఖర్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు లే అవుట్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తుళ్లూరు: తుళ్ళూరు మండల పరిధిలోని ఐనవోలు గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీ లే అవుట్ పనులను వైసీపీ తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఎంత మంది లబ్దిదారులకు లే అవుట్ పనులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వారికి గృహాలు నిర్మించుకోవడానికి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

విపరీతంగా పెరిగిన పిచ్చి చెట్లు

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని ప్రాంతంలోని సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన పిచ్చి చెట్లు విపరీతంగా పెరిగి అడవిని తలపించేలా ఉన్నాయి. పిచ్చి చెట్లు ఎక్కువగా పెరగడంతో.. విషసర్పాలకు నివాసయోగ్యంగా మారాయి. ఇటీవల రాత్రి భారీ కొండచిలువ ఒకటి సీస్ యాక్సిస్ మధ్య రోడ్డుపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అదే సమయంలో హైకోర్టు నుంచి విధులు అనంతరం ఇంటికి వెళుతున్న ఓ జడ్జి ఆశ్చర్యానికి గురయ్యారు.

సీఎంపై ధ్వజమెత్తిన ప్రత్తిపాటి

విశాలాంధ్ర-తుళ్లూరు: ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా వెళ్తున్న వారిని అరెస్టు చేసి సీఎం జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. టీడీపీ ప్రధాన కార్యాలయంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న జడ శ్రవణ్ కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ఇంటిని సీఐడీ అటాచ్ చేయడం కక్ష సాధింపు చర్య అని అన్నారు.

రోడ్ల పైకి మురుగునీరు

విశాలాంధ్ర-చేబ్రోలు : పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో మురుగునీరు రోడ్ల పై పారుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేబ్రోలు పంచాయతీ పరిధిలోని సాలిపేటలో మురుగు కాలువలో పూడిక తీయకపోవటంతో నీరు పారుదల లేక రోడ్ల పై పారుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించటం లేదని వాపోతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది రాత్రి సమయంలో దాడి చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మురుగు నీరు పారుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి



విశాలాంధ్ర-చేబ్రోలు: వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చేబ్రోలు లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో, కొత్త రెడ్డి పాలెం లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో, నారాకోడూరులోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేక అలంకారంలో భక్తుల దర్శనార్థం ఉంచారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-చేబ్రోలు : విద్యుత్ స్తంభం వంగిపోయి ప్రమాద భరితంగా మారింది. చేబ్రోలు పంచాయతీ పరిధిలోని ముట్లూరు రోడ్డులో విద్యుత్ స్తంభం గత కొంతకాలంగా వంగిపోయి ఇండ్ల పై పడేందుకు సిద్ధంగా ఉంది. దీని పై అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. విద్యుత్ స్తంభం విరిగి ఇండ్ల పై పడితే పెను ప్రమాదం జరుగుతుందని స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభానికి మరమ్మత్తులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్న బీజేపీ ప్రభుత్వం: సీపీఐ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు దేశాన్ని నాశనం చేస్తున్నారని సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ఆరోపించారు. మండలంలోని కంద్రిక, గుట్లపల్లి, గంగుపల్లి, గంగుపల్లి తండా తదితర గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ, ఈ నెల 17వ తేదిన వినుకొండలో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామగ్రామాన ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయిందని ఆయన విమర్శించారు. మతతత్వ భావజాలాన్ని ప్రజలలో రేకెత్తిస్తూ దళిత గిరిజన వెనకబడిన కులాల మీద దాడులకు దౌర్జన్యాలకు ఉసిగొల్పుతూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారానే లబ్ధి పొందాలని కపట నీతిని ప్రదర్శించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. బీజేపీ చేసిన ఒక్క మంచి పని లేదని ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అభివృద్ధి మాట పక్కకు పెట్టి మతం పేరుతో రెచ్చగొట్టే ప్రకటనలు చేసి లబ్ధి పొందడం హేయమైన చర్యని ఆయన విమర్శించారు. ఇదే జరిగితే మహిళలకు, దళిత గిరిజన వెనుకబడిన కులాలకు అన్యాయం జరుగుతుందని, అందుకోసమే బీజేపీని గద్దెదించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. మోదీ అధికారంలో వచ్చేముందు చేసిన వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. కార్పొరేట్ శక్తులను కాపాడేందుకునే మోదీ తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఉద్యోగకల్పన చేస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఉడపెరుకుతున్నాడన్నారు. దేశంలో కోటీ శ్వరులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకే మోదీ కంకణం కట్టుకున్నారన్నారు. ఈ నెల 17వ తేదీన వినుకొండలో జరిగే బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు పాల్గననున్నారని, కావున నియోజక వర్గంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, యోహాన్, అబ్రహం, నాసరయ్య, నాగయ్య పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏఐటీ యూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో మే వేడుకలు నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల వల్ల ఇనుము, సిమెంటు తదితర అన్ని రకాల మెటీరియల్స్ ధరలు పెరగడంతో పనులు తగ్గి కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను దారి మళ్ళించడంతో వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. కార్మికుల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికే ఉపయోగపడేలా పాలకులు పనిచేయాలని, అందుకోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. 50 ఏళ్లు నిండిన కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవరత్నాల పేరుతో కార్మికుల డబ్బులను పక్కదారి పట్టించిన వైసీపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం మీద ఎంత చిత్తశుద్ధి ఉందో చూపిం దని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా సాంబయ్య, ఏపీ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, భవన నిర్మాణ సంఘం చిలకలూరిపేట అధ్యక్షుడు తుబాటి సుభాని, ఉపాధ్యక్షుడు తాడిబోయిన సాంబయ్య, కార్యదర్శి కొండలు, నాయకులు వీరయ్య, నరేంద్ర, సీపీఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా, ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. చాలాకాలం తర్వాత తమ తోటి విద్యార్థులను పాఠశాల ప్రాంగణాన్ని చూసి సంబరపడ్డారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని, యోగ క్షేమాలు తెలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, తమ ఎదుగుదలకు దోహదపడిన ఆనాటి ఉపాధ్యాయులు విజేందర్ రావు, ఝాన్సీ, చంద్రయ్య హనుమంతరావు, గోపాలరావు, రహంతుల్లా తదితర ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఏరా, అరె, ఒరే అంటూ ఒకరినొకరు పాత రోజులు గుర్తుతెచ్చుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. మాతృ దినోత్సవ సందర్భంగా మహిళలకు పట్టుచీరలతో తాంబూలం ఇచ్చి ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు గేరా మోహనరావు, నూనె అంకమ్మరావు, కొల్లా రాధాకృష్ణ, బొద్దు విద్యాసాగర్, కుమార్ సుబ్బారావు, రాణి, మాధవి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

'ఘనంగా మాతృదినోత్సవ వేడుకలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తన ప్రాణాన్ని పణంగా పెట్టి మరోప్రాణి కి జన్మనిచ్చి సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న అమ్మ రుణం తీర్చుకోలేనిదని ప్రముఖ రచయిత్రి ఏవీకె సుజాత పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మను కీర్తిస్తూ కవితలు, గేయాలు ఆలపించారు. అనంతరం సుజాత మాట్లాడుతూ ఈ సృష్టి చక్రాన్ని గిరగిరా తిప్పే శక్తి అమ్మదేనని, ఆమె కాదంటే రేపటి ప్రపంచమే ఉండదన్నారు. విశ్రాంత అధ్యాపకురాలు జయశ్రీ మాట్లాడుతూ కనిపించే దైవం అమ్మ అని కొనియాడారు. పిల్లలు ఎంత ఎదిగినా తల్లి మనసు మాత్రం ఆకాశమంత ఎత్తుకు ఉప్పొంగిపోతుందన్నారు. అమ్మలు గానే గాక కవయిత్రులుగా, గాయకురాళ్లగా రాణిస్తున్న ఎస్ కాసింబి, షేక్ బషీరున్నిసా బేగం, తాటికోల పద్మావతి, దయామణిలను సంస్థ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, సామాజిక సేవకురాలు చందు హనుమాయమ్మ, రాజ్యలక్ష్మి, విజయశ్రీ, విశ్రాంత అధ్యాపకురాలు జయశ్రీ, వరకమలాదేవి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

పల్నాటి యాదాద్రిలో బాలినేని పూజలు

విశాలాంధ్ర-గురజాల : నగర పంచాయతీ గురజాల పరిధిలోని జంగమహేశ్వరపురంలోని పల్నాటి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఒంగోలు శాసనసభ్యులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాలినేని దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. పల్నాటి యాదాద్రిపై విచ్చేసిన బాలినేని దంపతులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-అచ్చంపేట : అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు ఎకరాకు రూ.50 వేలు, మొక్కజొన్న పంటకు రూ.25 వేలు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-అచ్చంపేట : రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి మధుబాబు డిమాండ్ చేశారు. రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ

విశాలాంధ్ర-రాజుపాలెం : రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామంలో సంఘం డెయిరీ పాల సొసైటీ అధ్యక్షుడు నల్లబోతుల శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం 2021 సంవత్సరానికి గాను పాల ఉత్పత్తిదారులకు డెయిరీ పాడి రైతులకు వందకు పది రూపాయలు చొప్పున బోనస్ రూ.1.50 లక్షలు పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షుడు నల్లబోతు శ్రీనివాసరావు అధ్య క్షతన జరిగిన సమావేశంలో సంఘం డెయిరీ డైరెక్టర్ పోపూరి శేష కుమారి, మేనేజర్ రామ కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ గోపి పాల్గొన్నారు. మేనేజర్ రామకృష్ణ పదవీ విరమణ ఈ నెల సందర్భంగా పాడి రైతులు ఘనంగా వారికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలు కొనియాడారు.

పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

విశాలాంధ్ర-చేబ్రోలు : పుట్ట గొడుగులా బెల్ట్ షాపులు పుట్టుకోస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని హామీలు ఇచ్చారే కానీ అమలు చేయటం మర్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు. బెల్టు షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపుల ను నియంత్రించటంలో పూర్తిగా వైఫల్యం చెందారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా బెల్ట్ షాపులపై దాడులు చేయకపోవటంతో వారి ఆటలు మూడు పూవ్వులు ఆరు కాయల చందనంగా సాగుతుంది. ఇప్పటి కైన అధికారులు స్పందించి బెల్ట్ షాపు నిర్వహకుల పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2023

విశాలాంధ్ర - వినుకొండ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి204 ఏ ఆధ్వర్యంలో జరిగినటువంటి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2023వ సంవత్సరం చదరంగం మరియు షటిల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీల్లో భాగంగా ఆదివారం ఉదయం వెల్లటూరు రోడ్డులోని గోపు బాలిరెడ్డి ఇండోర్ స్టేడియం నందు జరిగిన ఆటల పోటీలలో జిల్లాలోని వివిధ క్లబ్బుల నుండి విచ్చేసిన వాసవియన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని షటిల్ బ్యాడ్మింటన్ మరియు చదరంగం పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో భాగంగా షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో వినుకొండ పట్టణానికి చెందినటువంటి ఖజ్జాయం శ్రీహరి, ఇమ్మడిశెట్టి ఆంజనేయులు విన్నర్స్ గా ఇమ్మడిశెట్టి రమేష్ బాబు సుగ్రీవు కుమార్ రాజా రన్నర్స్ గా నిలిచారు. అదేవిధంగా చదరంగం పోటీల్లో సత్తెనపల్లి పట్టణానికి చెందిన పచ్చిపులుసు బాల మనోజ్ గుప్తా ప్రథమ స్థానం సాధించారు. వినుకొండ పట్టణానికి చెందిన కజ్జాయ వెంకట సుబ్బారావు ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇన్చార్జి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తమాసు కాశీ విశ్వనాథం చేతుల మీదుగా మరియు జిల్లా గవర్నర్ ఖజ్జాయం విజయలక్ష్మి ఆధ్వర్యంలో సిల్వర్ మెడల్స్ మరియు మెమొంటోలను బహుకరించడం జరిగింది. ఈనెల 28వ తేదీన విజయవాడ పట్టణంలో జరగనున్న ఫైనల్స్ లో వీరు జిల్లా తరపున పాల్గొంటారని తెలియజేశారు.

ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి అసెంబ్లీ ప్రజలకు మంచి పాలన అందించటమే తన లక్ష్యమని శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ సమస్యలపై ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజలు ఠాణాలకు వెళ్ళటాని సంక్లిష్టత లేకూండా ప్రజా శ్రేయస్సు కోసం ఇకనుంచి పోలీసు అధికారులను కూడా తన వెంట ఉండి వారి సమస్యలపై సత్వరమే స్పందించారన్నారు. ఆదివారం ప్రజల ముఖాముఖిలో గృహనిర్మాణాలకు వచ్చిన సమస్యలపై వారు పడుతున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే పరిష్కరించారు. అందులో ట్రాఫిక్ జామ్ మార్కెట్ కూడలిలో అవుతుందంటూ వచ్చిన దానికి 3 టౌన్ సీఐ యు.శ్రీనివాసులు జామ్ లేకుండా క్లియర్ చేయిస్తానని, మార్కెట్ కూడలిలో ద్విచక్ర వాహనం పోయిందంటూ చేసిన ఫిర్యాదుకు 1 టౌన్ సీఐ కొమ్మాలపాటి చంద్ర శేఖర్ స్పందిస్తూ సంబంధించిన బండి చోరి కేసును రిజిస్టర్ చేశామని, ఇంతవరకు 50కి పైగా పోయిన బైకులను రికవరి చేశామన్నారు. 2 టౌన్ సీఐ వెంకట్రావు, తాలూకా సీఐ శ్రీనివాసరెడ్డిలు వేసవిలో చోరీలు జరగకుండా, సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తతతో సత్వరమే పోలీసుల దృష్టికి తీసుకొనిరావాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి

విశాలాంధ్ర-యడ్లపాడు : శ్రీ హనుమజ్జయంతి పర్వదినాన్ని ఆదివారం మండలంలోని పలువురు భక్తులు ఘనంగా నిర్వహించారు. యడ్లపాడులో కొలువై ఉన్న శ్రీ రణవీరాంజ నేయస్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు జంధ్యాల శ్రీరామ చంద్రమూర్తి స్వామి వారికి విశేష అలంకరణ చేసి గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభించారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలతో భక్తజన రంజకంగా సాగింది. అనంతరం ప్రసాద వినియోగం, అన్నదానంతో పూజాది కార్యక్రమాలు ముగిసాయి. బోయపాలెంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం నుంచి పలు గ్రామాల్లోని భక్తులు హనుమన్నామ స్మరణతో, కీర్తనాలతో పరవసించారు.

ఆంజనేయస్వామి జయంతి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణంలో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా వినుకొండ పట్టణ గుంటి ఆంజనేయ స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి గణపతి పూజతో మొదలై..శ్రీ సూక్త మన్య సూక్తల తో అభిషేకలు లక్ష తమలకుల పూజ.20రకాల పూలతో స్వామికి అలం కారం... దర్శించిన భక్తులకు ప్రత్యేకమైన లడ్డులు ఆలయం తరుపున ఉచితం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున్ రావు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ భారీ అన్నదానం. కు 20వేల మందికి పైగా అన్న సందర్భంగా నిర్వహించారు జయంతి ని పురస్కరించుకుని గత 40 రోజులుగా స్వామి మాలలు దరిచిన స్వాములకు నిత్యా చద్ది...భిక్ష ...వసతి ఆలయం దేవస్థాన కమిటీ నుండి కల్పించి నట్లు. ఆలయ చైర్మన్ చుండూరి శ్రీమన్నారాయణ.అర్చన మూర్తి తెలిపారు

జీ.వీ.ఆంజనేయులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణం శ్రీ గుంటి ఆంజనేయస్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది ఫలితాలపైనే విద్యార్థుల భవిష్యత్తు

విశాలాంధ్ర-కాకుమాను : పదవ తరగతి ఫలితాలు పైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని హెచ్‌ఎంటి జోష్ మేరీ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో 500కుపైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు.

ట్రాఫిక్ ఇబ్బందులు

విశాలాంధ్ర-కాకుమాను : మండలంలోని పలు రహదారులు మెయిన్ రోడ్డు ఇరుకుగా మారడంతో పాదచారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవల సిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని పలు ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాకుమానులోని అభయాంజనేయ స్వామి గుడిలో జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. భక్తులు భారీగా రావటంతో ఆలయ నిర్వహకులు భక్తులకు అన్ని సదుపాయాలు సమకూర్చారు.

రహదారులపై మురుగునీరు

విశాలాంధ్ర-పెదనందిపాడు : నాగులపాడు ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు పొంగి సీసీ రహదారిపై నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ అధికారి వివరణ కోరగా పూడిక తీయించి మీరు ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

ఆలయం ముస్తాబు

విశాలాంధ్ర-పెదనందిపాడు : పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం మంగళవారం నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని సుందరంగా విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా వంద అడుగుల ఎత్తు విద్యుత్తు ప్రభను నిర్మించుచున్నట్లు దేవాలయ కమిటీ వారు తెలిపారు.

జీఓ 1 రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు: సీపీఐ

విశాలాంధ్ర-మాచర్ల : ప్రతిపక్షాల గొంతు నొక్కేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 1ని హైకోర్టు కొట్టివేయడం సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని సీపీఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రశ్నించడం, సభలు సమావేశాలు నిర్వహించే హక్కు రాజ్యాంగం ప్రజలకు కల్పించిందన్నారు. ఇలాంటి జీవులను ప్రయోగించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తే ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని ఆయన హితవుపలికారు.

ఎస్ఎం సుభాని సాహితీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు : రెండు దశాబ్దాలకుపైగా జిల్లా రచయితల సంఘంలో కార్యదర్శిగా, రచయితగా, కవిగా ఎస్ఎం సుభాని తన సాహిత్య రచనల ద్వారా కీర్తి గడించడం సాహిత్య లోకానికి గర్వకారణమని ప్రముఖ రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీ దేవి ప్రశంసించారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శి, ప్రముఖ సాహితీ వేత్త ఎస్ఎం సుభాని రచించిన కవితా సంపుటి 'కాలంతో పాటు' పుస్తకావిష్కరణ సభ స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం కొరటాల సమావేశ మందిరంలో ఆదివారం జరిగింది. కవితా సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించి మొదటి ప్రతిని సల్మా బేగంకు అందజేసిన అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ భవానీ దేవి మాట్లాడుతూ సుభాని వచన కవితలు సామాజిక చైతన్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. సమకాలీన సమాజ సమస్యలపై తన కలాన్ని పదును పెట్టి కవిత జురులను అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుభాని కలం కాలానికి సాక్షిభూతంగా నిలుస్తుందన్నారు. కవితా సంపుటిలోని ప్రతి కవిత గుండెలను పిండుతూ హృదయ ఘోషణను, ఆవేదనను, ఆర్ధతను ప్రతిబింబిస్తున్నా యన్నారు. రమ్య భారతి సంపాదకులు చలపాక ప్రకాష్, సారస్వత కళానిధి డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి గ్రంథ సమీక్ష గావించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. సభకు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించగా కార్యక్రమంలో నానా, పలువురు సాహితీవేత్తలు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు న్యాయంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : గ్రామీణ ప్రాంత పేదలకు న్యాయం పట్ల, కనీస అవసరాల పట్ల వారికి అవగాహన కల్పించాల్సిన భాధ్యత న్యాయవాదులపైన ఉందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. ఆదివారం తాడేపల్లి వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో ఏపీ బార్ కౌన్సిల్ అధ్వర్యంలో రెసిడెన్షియల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం పేరుతో ఏర్పాటు చేసిన మూడు రోజుల న్యాయవాదుల శిక్షణా శిభిరానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు సభాధ్యక్షత వహించారు. కేఎల్ విశ్వవిద్యాలయం చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయిలు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర నలుమూలల నుంచి న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అతిథులకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ సాదరంగా స్వాగతం పలికారు. ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైనదని అన్నారు. న్యాయవాద వృత్తిలోకి నూతనంగా వచ్చిన వారికి చట్టంలోని కీలకమైన అంశాలతోపాటు కమ్యునికేషన్ స్కిల్స్ కూడా అవసరమన్నారు. దాని వలన అటు కక్ష్యదారుల నుంచి సరైన సమయంలో సరైన సమాచారాన్ని రాబట్టుకుని పిటిషన్ తయారుచేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కోర్టు గదిలో కూడా న్యాయవాదుల హావబావాలు చాలా కీలకమన్నారు. కేఎల్ విశ్వవిద్యాలయం చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన న్యాయవాదులకు తమ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆతిథ్యమివ్వడం తమకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి మాట్లాడుతూ న్యాయవాద వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందన్నారు. వాద, ప్రతివాదులకు న్యాయం చేయడం కోసం న్యాయవాదులు ఎల్లవేళలా తమ వంతు కృషి చేస్తారని అన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత జరుగుతున్న ఓరియంటేషన్ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్కిల్ అభివృద్ధి విభాగ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో 'బాచిన'

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలంలోని కామేపల్లిలో ఏపీ శాప్ నెట్ ఛైర్మన్, అద్దంకి వైసీపీ ఇంఛార్జి బాచిన కృష్ణచైతన్య ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో జరిగిన గుండపునేని వారి వివాహానికి హాజరయ్యారు. అనంతరం కృష్ణచైతన్య కళ్యాణ మండపంలోని నూతన వధూవరులు సుబ్బారావు, మమతలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింతా రామారావు, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యనమదల, చింతపల్లి పాడు, యద్దనపూడి తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు నారాయణ శ్రీనివాసాచార్యులు, హనుమాన్ ప్రసాదా చార్యులు. స్వామి వారికి విశేష విశ్వక్సేన పుణ్యాహ మండపారాధనలు. స్వామి వారితో మాలసేవ, సహస్ర నాగవల్లి కదలిఫలా సూతఫల అర్చనలు నిర్వహించి స్వామివారి మహానీరాజనం మంత్రపుష్ప లు నిర్వహించి మహిళా భక్తులు 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణ ఇక పర్యాయం విష్ణు సహస్రనామ పారాయణ లు చేశారు. గ్రామాల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శుద్ధజల యంత్రం ప్రారంభం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని దేశాయిపేట పంచాయతీ నీలకంతపురంలోని అనాథ వృద్ధ శరణాలయంలో ఆదివారం శుద్ధ జల యంత్రాన్ని ఆశ్రమ కన్వీనర్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులతో కలిసి హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆశ్రమంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశామని, దాతల సహకారం మరువలేనిదని, వారి సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నామని ఆయన అన్నారు కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, సజ్జా జోగేశ్వరరావు, ఢాకా నరసారెడ్డి, మల్లేశ్వరి, వలేటి సుబ్బారావు, యారాసు హేమసుందరరావు, నలమలపు అంజిరెడ్డి, శ్యాంసన్, పిచ్చుక కోటసుబ్బారావు, బుద్ధి బసవాచారి, గురునాధం, ఉమమహేశ్వరరావు, కుర్మా రాహుల్ జీ.పింజల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర - వేటపాలెం : హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం రామన్నపేట పంచాయితీ రావూరిపేట కొత్త కాలవ బ్రిడ్జి వద్ద కీ.శే. ఎర్రవరపు ఆంజనేయులు ధర్మపత్ని ఆదిశేషమ్మ కుమారుడు శేషు బాబు, కోడలు అరుణ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి అత్యంత ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చీరాల మాజీ శాసనసభ్యులు మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తధానంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 2000 మంది హనుమాన్ భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమంచి కృష్ణమోహన్ వైఎస్ఆర్సిపి నాయకులు బండ్ల బాబు, రాజేంద్రప్రసాద్, సదాశివరావు, గంగాధర్ రావు, పృథ్వీ, వెంకటేశ్వర్లు, స్టూడియో సుబ్బారావు, పెయింటర్ శేషయ్య, చిరంజీవి, పి.సుబ్బారెడ్డి, సుకుమార్, పొగడదండ రాజు, గోవిందుల శ్రీకాంత్, విశ్రాంతి ఉద్యోగి దైవల వెంకటేశ్వర రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సాకారం అందించాలి

విశాలాంధ్ర-అద్దంకి : కెఆర్కె డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకారం అందించాలని కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, విశ్రాంత ఆర్జెడి యు.దేవ పాలన అన్నారు. స్థానిక కెఆర్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల, గురువుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాలలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఆర్జెడి దేవపాలన మాట్లాడుతూ కళాశాల న్యాక్ ఉత్తమ గ్రేడ్ సాధనలో పూర్వ విద్యార్థులు తమ సహకారం అందించాలని కోరారు. పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను, అనుభూతులను ఒకరినొకరు పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.మోహనరావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు దామా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-అద్దంకి : హనుమజ్జయంతిని పురస్కరించుకొని సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ప్రసన్నాంజనేయుని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రసన్నాంజ నేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీతల హెచరీని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని దిండి గ్రామంలో పీతల హెచరీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర పీతల మార్కెటింగ్ కో - ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ కొప్పనాతి నాగబాబు ఆదివారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావును కోరారు. తీర ప్రాంతంలో పీతల హెచరీని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీ మోపిదేవికి నాగబాబు విన్నవించారు. స్పందించిన ఎంపీ మోపిదేవి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవికి నాగబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - నిజాంపట్నం : ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పనులు ముమ్మరంగా చేయాలని ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన ఖరారైన నేపథ్యంలో ఆదివారం నిజాంపట్నంలో సభాప్రాంగణం పనులు, హెలీ ప్యాడ్ పనులను వారు పరిశీలించి సభాప్రాంగణంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సోమవారం నాటికి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి సభా ప్రాంగణం వద్ద ,రహదారుల వద్ద అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్ లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారి మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులకు కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు.సభాప్రాంగణం వద్ద మత్స్య శాఖకు సంబంధించి మూడు స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్ ,జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి శివ జ్యోతి, జిల్లా అదనపు ఎస్.పి పి.మహేష్, మత్స్య శాఖ జె.డి సురేష్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు

దళితుల వ్యతిరేక పాలకులపై పోరు..

విశాలాంధ్ర - బాపట్ల: దళిత వ్యతిరేక పాలకులపై నిరంతరం పోరాటం చేస్తామని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ జి. చార్వాక హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం హలో దళిత ఛలో బాపట్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాపట్ల చీలురోడ్డు సెంటర్ నుంచి ప్రదర్శనగా పాత బస్టాండ్ మీదగా అంబేద్కర్ సర్కిల్ కి చేరుకొని బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు జీవించే పరిస్థితి లేదన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీరిజర్వేషన్ అయ్యిందని ముఖ్యమంత్రి ప్రతిపార్లమెంట్ ను జిల్లా కేంద్రంగా చేస్తూ బాపట్లను కూడా జిల్లా చేశారన్నారు. ఈ నేపథ్యంలో దళితులు ఆత్మగౌరవ బలప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంబేద్కర్ అందరివారని ఆయన రాకముందు దళితులు ఒకవైపు మిగిలిన కులాలు ఒకవైపు ఉండేవారన్నారు. బాపట్ల పార్లమెంట్ లోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలలో 2024 సార్వత్రిక ఎన్నికలలో దళితులు పోటీ చేసి తీరుతారన్నారు. రాబోయే రోజులలో అంబేద్కర్ వాదులు ఐక్యంగా ముందుకు రావాలన్నారు. బాపట్ల గడ్డ దళితులు అడ్డ కాబట్టి పార్లమెంట్ నియోజకవర్గాన్ని దళితులు కైవశం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం దౌర్జన్యాలు, దమనకాండ ఆపకుంటే తగినవిధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దళితులను విభజించి పాలిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతికి తగిన బుద్ధి చెప్పాలని మాలమహనాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది చందోలు శోభారాణి, డాక్టర్ చుక్కా నాగ భూషణ్, మనరాజ్యం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు, మాలమహసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, ఎంఆర్పిఎస్ రాష్ట్రాధ్యక్షులు అడపా మోహన్ మాదిగ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఎన్టీఆర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. స్థానిక ఆర్‌సీఏ క్రికెట్ ప్రాంగణంలో ఆదివారం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో ఏలూరి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టీ20 క్రికెట్ పోటీలను బ్యాటింగ్, బౌలింగ్‌తో దామచర్ల సత్య, చీరాల టీడీపీ ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య ప్రారంభించారు. పది రాష్ట్రాల నుండి జట్టులు పాల్గొన్నాయి. తొలుత స్థానిక బొమ్మల సెంటర్‌లో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బైక్ ర్యాలీగా ప్రాంగణాన్ని చేరుకున్నారు. వైజంక్షన్ వద్ద శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిగా కామారెడ్డి ప్రభు లెవెన్ బ్రదర్స్, తిరుపతి ఎస్‌డబ్ల్యు సీసీ జట్టులతో పోటీలను ప్రారంభించారు. టీడీపీ నాయకులను దుశ్శాలువాతో జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు. పోటీల ప్రారంభంలో టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, జయప్రకాష్ నారాయణ, సలగల రాజశేఖర్, దాసరి ఉషారాణి, దేవతోటి నాగరాజు, స్థానిక నాయకులు తులసి శ్రీనివాసరావు, మామిడిపాక హరిప్రసాద్, షేక్ షంషుద్దీన్, నల్లపునేని రంగయ్య చౌదరి, నాయుడు హ:నుమంతువ రావు, పాద వీరయ్య, తిరుమలశెట్టి శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, ఏవీ కృష్ణ, కోడూరి శేషబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ కట్టడాలు

పట్టించుకోని మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ అనుమతులు లేకుండా యద్దేచ్ఛగా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. పట్టణంలోని 19వ వార్డుపాత దామావారిపాలెంలో ఓవ్యక్తి ఏకంగా నాలుగు అంతస్తులు భవన నిర్మాణానికి పునాదులు తీసి ఇనుప పిల్లర్లు కూడా వేసినా పట్టించుకోవల్సిన మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చేడకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. నాలుగు అంతస్తుల భవనం నిర్మించాలంటే భవనం చుట్టూ కొంత మేర ఖాళీ స్థలం ఉండాలి. తప్పనిసరిగా టౌన్ ప్లానింగ్ అనుమతులతో పాటు,ఫైర్ అధికారుల అనుమతులు కూడా కావాలి. ఇవేమీ లేకుండా భారీ భవన నిర్మాణానికి ఉపక్రమించి కడుతున్నాడు.ఇక పట్టణంలోని 5వ వార్డులో కమతేశ్వరస్వామి మాన్యం భూముల్లో ఎటువంటి కట్టడాలు చేపట్టవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.అయినా కూడా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మున్సిపల్ అనుమతులు లేకుండా ఈసంవత్సరం వార్డులో 20 ఇళ్ళ వరకు నిర్మించారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అనుమతులు లేని నిర్మాణాలను నిలిపి వేయించాలని కోరుతున్నారు.

ది కేరళ స్టోరీని బ్యాన్ చేయండి

విశాలాంధ్ర - చీరాల : ముస్లింల మనోభావాలు కించపరిచేలా ఉన్న కేరళ స్టోరీ సినిమాను బ్యాన్ చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు.ఆదివారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో చిరాల మోహన్ థియేటర్లో ఆడుతున్న కేరళ స్టోరీ సినిమాని బ్యాన్ చేయాలని థియేటర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. షేక్ జిలానీ మాట్లా డుతూ దేశ ప్రజలకు చూపించాల్సింది కేరళ స్టోరీ కాదని గుజరాత్ స్టోరీ చూపించాలని తీయాలని,ముస్లింల మనోభావాలు దెబ్బతినే విధంగా తీసిన ది కేరళ స్టోరీ సినిమాను వెంటనే బ్యాన్ చేయాలని అన్నారు.బీజేపీ విధానాలు నచ్చక కర్ణాటక ఎన్నికల్లో కన్నడిగులు చావుదెబ్బ కొట్టారని,ఇప్పటికైనా మేల్కోని మత సామరస్యం పాటించాలని అన్నారు.ఈ భారతదేశం సర్వమత సమ్మేళనమని,అదే భారతదేశం గొప్పదనమని,ముస్లింలు హిందువులు భాయ్,భాయ్ అంటూ కలిసి ఉంటామని అలాంటి వారిపై ఇలాంటి సినిమాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని అన్నారు.మతోన్మాద పార్టీకి కర్ణాటక ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని,ఇప్పటికైనా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపట్టకుండా ఉండాలని కోరుతూ మరొకసారి ఈ విధమైన చర్యలకు పాల్పడితే దళిత బహుజన పార్టీ తరపున ఆందోళనలను ఉధృతం చేస్తామని అన్నారు.

నేటి నుంచి సీబీసీ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - వేమూరు : జీసస్ యంగ్ ఆర్మీ మినిస్ట్రీస్ చర్చి వారి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు చిన్నారులకు యువకులకు సి బి సి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకు తెలియజేశారు. వేమూరులోని జీసస్ యంగ్ ఆర్మీ మినిస్ట్రీస్ చర్చి నందు ఈ శిక్షణా తరగతులు జరుగుతా యన్నారు. శిక్షణ తరగతులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు సామాజిక స్పృహ నైతిక విలువలు ఆధ్యాత్మిక చింతన మానసిక శారీరక స్పృహ మరియు విధేయత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు విశిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు.కార్యక్రమాల్లో యువతీ యువకులు విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందాలని కోరారు.

లైబ్రరీలో ఆదివారం ఆటవిడుపు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు 7వ రోజు ఆదివారం ఆటవిడుపుగా పిల్లలందరూ సరదాగా గడిపారు. గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాల బాలికలకు కావాల్సిన పుస్తకాలతో పాటు క్యారం బోర్డులు, చదరంగం వంటి ఆట వస్తువులు అందుబాటులో ఉంచారు. చదవడం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా 32 మంది విద్యార్థులు లైబ్రరీలోని ఎంతోమంది పోరాట వీరుల జీవిత గాథలు, జనరల్ నాలెడ్జ్, చందమామ కథలు, ఆధ్యాత్మిక విషయాలకు సంబంధించిన పుస్తకాలను పఠనం చేశారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో లైబ్రరీకి ఎక్కువ మంది పిల్లలు వచ్చేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

అశ్రునయనాలతో హెడ్ కానిస్టేబుల్ కిరణ్ అంత్యక్రియలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని జె.పంగులూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.కిరణ్ కుమార్ శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కిరణ్ పార్థివ దేహాన్ని స్వగ్రామం చీరాల పట్టణం శాంతినగర్‌లోని స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కిరణ్ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి అధికార కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. కిరణ్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించాలని చీరాల డీఎస్పీ ప్రసాదరావును, అద్దంకి సీఐ రమేష్, పంగులూరు ఎస్సై తిరుపతిరావును ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ 2019లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారన్నారు. విధి నిర్వహణలో కిరణ్ అకాల మరణం పొందడం అత్యంత బాధాకరమని ఎస్పీ అన్నారు. హెడ్ కానిస్టేబుల్ కిరణ్ భార్య కనికరమ్మ, కుమార్తె హర్ష ప్రవల్లిక, కుమారుడు ప్రతీక్‌లను ఎస్పీ పరామర్శించి ఓదార్చారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని శాఖాపరంగా రావాల్సిన అన్ని రకాల పరిహారాలు రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు రూ.25వేలు అందించారు. అనంతరం పేరాల గేటు సమీపంలోని శ్మశాన వాటికలో పోలీస్ అధికార లాంఛనాలతో కిరణ్ కుమార్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సీఐ ఆర్.రమేష్, జె.పంగులూరు ఎస్సై కే. తిరుపతిరావు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - చీరాల : హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బోస్ నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి విశేష పూజలు జరిగాయి. ఉదయం అభిషేకాలు ఆకు పూజ తదితర పూజలను అర్చక స్వాముల నిర్వహించారు. సాయంత్రం శ్రీ వీరాంజనేయ దేవస్థానం నుంచి మేళతా లాలతో విశేష ఆంజనేయస్వామి ప్రతిమలతో శ్రీ హనుమాన్ భక్త బృందం వారిచే హనుమాన్ శోభయాత్ర పట్టణంలో సాగింది. శోభయాత్రను చీరాల శాసనసభ్యులు కరణం కృష్ణమూర్తి ప్రారంభించారు. హనుమాన్ శోభయాత్రలో ఆంజనేయ స్వామి ప్రతిభ కళాకారుల నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ప్రజలను ఆకట్టుకున్నాయి. చీరాల పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వాహణాధికారి జీవీఎల్ కుమార్‌తో పాటు దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

పుస్తకాలతోనే జ్ఞానం

విశాలాంధ్ర - చీరాల : గ్రంథాలయాల్లో ఉండే పుస్తకాలను చదవటం వల్ల విజ్ఞానం పెంపొందుతుందని గ్రంథపాలకురాలు డి. ధనమ్మ పేర్కొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పట్టణంలోని చీరాల శాఖ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలను చదివించి వారిచేత కథలు చెప్పించారు. అనంతరం గత కొన్నిరోజులుగా పలు పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాయుడు రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ రాధాకృష్ణకు సెలబ్రిటీ అవార్డు

విశాలాంధ్ర - చీరాల : సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం,ప్రైడ్ ఇండియా కల్చరల్స్ వారి ఆధ్వర్యంలో చీరాలకు చెందిన డాక్టర్ సురసుర రాధాకృష్ణ ఇండియన్ ప్రైడ్ సెలబ్రిటీ అవార్డును అందుకున్నారు. శనివారం రాత్రి శ్రీకాళహస్తిలోని త్రినేత్ర నృత్య నీరాజనం వేదికపై మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, శ్రీకాళహస్తి దేవస్థాన చైర్మన్ అంజురు తారక శ్రీనివాసులు,ఆర్డీవో రామారావు, డీఎస్పీ డి. విశ్వనాథ్ తదితర ప్రముఖుల సమక్షంలో ఈ అవార్డును వారిచేతుల మీదుగా అందుకున్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాల్లో వైద్యసేవలను అందించినందుకు, పేద ప్రజల ఆరోగ్యం పట్ల చూపిన శ్రద్ధకు ఈ అవార్డు వచ్చినట్లు అవార్డు గ్రహిత రాధాకృష్ణ తెలిపారు.

ఘనంగా హనుమత్ జయంతి

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో హనుమత్ జయంతి వేడుకలు ఆదివారం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులతో దేవాలయాలు కిటకిటలాడగా ఆంజనేయ నామస్మరణతో గ్రామసీమలు పులకించి పోయాయి. గ్రామంలలోని స్వామి వారి దేవాలయాలను విద్యుత్తు దీపాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.విగ్రహాలను రంగురంగుల పూలతో, ఫలాలతో, తులసి మాలలతో నయనానందకరంగా అలంకరించి, స్వామివారికి పంచామృత అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. కొత్తపాలెం గ్రామంలోని అంజన్న విగ్రహం వద్ద అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

క్రికెట్ పోటీల్లో విజేతలు వీరే..

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక ఆర్‌సీఏ ప్రాంగణంలో జరుగుతున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో మొదటిగా కామారెడ్డి ప్రభు లెవెన్ బ్రదర్స్ జట్టు, తిరుపతి ఎస్‌డబ్ల్యుసీసీ జట్టు తలపడగా...మూడు వికెట్ల తేడాతో తిరుపతి జట్టు విజయం సాధించింది. అలాగే సాయంత్రం జరిగిన గుంటూరు పోలీసు లెవెన్ జట్టు, గుంటూరు మలినేని జట్టు పోటీలలో పాల్గొన్నాయి. 10 రాష్ట్రాల నుండి 16 జట్లు పాల్గొన్నాయి. ఈనెల 21 వరకు పోటీలు పరుగుతాయని నిర్వాహకులు తులసి శ్రీనివాసరావు తెలిపారు.

స్వామివారి ప్రత్యేక పూజల్లో 'ఆమంచి'

విశాలాంధ్ర-పర్చూరు: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైజంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ఆదివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలో పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. వీరివెంట కమిటీ ప్రతినిధులు కటారి సురేంద్ర, కోటా హరిప్రసాద్, గడ్డిపాటి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు గాదె సురేష్, నీరుకట్టు వాసుబాబు, తులసి నాగమణి, తులసి రాజా, లంకా శివ, అడపా సుధాకరరెడ్డి, తులసి శివనాగేశ్వరరావు, మల్లా శ్రీనివాసరావు, హాలీవుడ్ కాలేషావలి ఉన్నారు.

ప్రసన్నాంజనేయస్వామికి వెండి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర-అద్దంకి : సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామికి రొంపిచర్ల మండలం పరగడిచర్ల గ్రామ వాస్తవ్యులు గుడిపూడి ఆంజనేయులు దంపతులు ఆదివారం మనుమజ్జయంతి సందర్భముగా 500గ్రాముల అర్ధ కిరీటం బహుకరించారు. కొంగపాడు వాస్తవ్యులు గుడిపూడి ఆద్విక ప్రసన్నాం నేయునికి 200గ్రాముల వెండి కుందులను దేవస్థానం కార్యనిర్వహణాదికారిణి సుభద్రకు అందజేశారు.

సీఎం సభ విజయవంతం చేయండి

- రాజ్యసభ సభ్యులు మోపిదేవి

విశాలాంధ్ర - రేపల్లె : మత్యకార భరోసా అందించేందుకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సభను విజయవంతం చెయ్యాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు పిలుపునిచ్చారు. మత్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. చేపల వేట నిషేధ సమయంలో మత్యకార కుటుంబాలకు ఆర్థిక చేయుతను అందించేందుకు ఈ నెల16వ తేదీన నిజాంపట్నం మత్యకార భరోసా చెక్కులు అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మత్య కారులకు గతంలో నాలుగు వేల రూపాయలు అందించే వారని నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి 10 వేల రూపాయలు అందజేస్తున్నారని తెలిపారు. 16న జరిగే ముఖ్య మంత్రి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వై సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమాల్లో 'గొట్టిపాటి'

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలు గ్రామాలలో అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. కొత్తపాలెం గ్రామానికి చెందిన చల్లగుండ్ల సుబ్బారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. బల్లికురవ గ్రామంలో గత పది రోజుల నుండి జరుగుతున్న పోలేరమ్మ తల్లి కొలుపులకు హాజరై పోలేరమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తమల్లాయ పాలెం గ్రామానికి చెందిన లేమాటి అంజయ్య మంగమ్మ దంపతుల కుమారుని వివాహం ఇటీవల జరుగగా నవ దంపతులను హరికృష్ణ సాయిలక్ష్మిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అదే గ్రామానికి చెందిన నేరేడుపల్లి కోటినారాయణ నరసమ్మ దంపతుల కుమారుని వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులు వెంకటేష్ గాయత్రిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే ఇజ్రాయిల్ మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సుబ్బారావు, గుంటుపల్లి ఎంపీటీసీ ధూళిపాళ్ల శ్రావణి పున్నారావు,మలినీడి గోవిందరావు, ధూళిపాళ్ల వీరాంజ నేయులు, గొట్టిపాటి లక్ష్మయ్య,పావులూరి ఏడుకొండలు, తన్నీరు వీరాంజనేయులు, వేల్పుల దానయ్య,గొట్టిపాటి శంకర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.